

వివరాలు మెయిన్‌లో

కార్మికులు బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి



# బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తుతున్న ప్రజలు

### ప్రజలకు గండంగా మారిన మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ

### కాలుష్యపు కాటుకు బలవుతున్న ప్రజలు

### ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీని మూసివేయాలి

### వాహనాల రాకపోకలతో అస్తవ్యస్తంగా మారుతున్న రోడ్డు







**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మండలం నల్లబండగూడెం శివారులో ఏర్పాటు చేసిన మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరి పర్యావరణ కాలుష్యానికి నల్లబండగూడెం, కొత్తగూడెం, చిమిర్యాల, మంగలితండా గ్రామ ప్రజల జీవనానికి అడ్డంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీప గ్రామ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వానికి తప్పుడు ధృవీకరణలు అందజేసి మైనింగ్ శాఖ అధికారుల చేతులు తడిపి ఈ ఫ్యాక్టరీని ఇష్టారాజ్యంగా గ్రానైట్ రాళ్ల తవ్వకాలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటుంది. ఈ ఫ్యాక్టరీకి సుమారు 15 ఎకరాల వరకు మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతులు ఉండగా 45 ఎకరాలకు పైగా తవ్వకాలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతుంది. ఫ్యాక్టరీ నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు పక్కనే ఉన్న పాలేరు వాగులో వేయడం ద్వారా పాలేరు వాగు కింద పారే వందలాది ఎకరాల భూములు కాలుష్య కొరల్లో చిక్కుకుంటున్నాయి. అంతే కాకుండా 24గంటలు తవ్వకాల కోసం జరిపే బ్లాస్టింగ్ ల ద్వారా రాళ్లు ఎగిరిపడి సమీప గ్రామాల్లోని ప్రజల ఇండ్లపై పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్లాస్టింగ్ దాటికి సమీపంలో ఉన్న రామాపురం వాగు వంతెన సహితం బీటలు వాడుతుందని జనం భయం బ్రాంతులకు గురవుతున్నారని వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా తవ్వకాలతో బ్లాస్టింగ్‌లతో భూమి పొరల్లో కంపనాలు వచ్చి బోర్లు సహితం ఎండిపోయి రైతుల పంటలు సాగుచేసే పరిస్థితుల్లో లేరని వారు వాపోతున్నారు. ఫ్యాక్టరి నుండి ఇతర గ్రామాలకు వెళ్లేవారు సహితం బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తిపోతున్నారు. రోడ్లు సహితం అక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ...**

ఫ్యాక్టరీ యాజమాన్యం సమీప గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండానే తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినట్లు కాగితాల్లో రాసుకుని అధికారులకు చూపించి ఫ్యాక్టరీ నడుపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముడుపులు అప్పజెప్పి ఇష్టారాజ్యంగా ఫ్యాక్టరి నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు వాపోతున్నారు. ఫ్యాక్టరి అగడాలను అరికట్టాల్సిన అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోతున్నారని వారు వాపోతున్నారు. ఇటీవల జరిగిన ప్రజాభిప్రాయ సేకరణకు సమీప గ్రామస్తులను పిలవలేదని తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లుతెరిచి ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని పూడ్చేందుకు మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీని మూసివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. భారీ వాహనాల మీద ఫ్యాక్టరీ వారు గ్రానైట్ తరలిస్తుండటంతో మంగలితండా, కొత్తగూడెం, చిమిర్యాల, గొండ్రియాల గ్రామాల రోడ్లు పూర్తిగా (మిగతా6లో)

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై రచ్చ

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్...

### ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాన్ని బిఆర్ఎస్ కార్యాలయంగా మార్చారంటూ ధ్వజం...

### సిఎం, మంత్రి ఫోటోలు కార్యాలయంలో పెట్టకపోవడంపై అభ్యంతరం...

### సరైన సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ నేతల ఎదురుదాడి...

### అధికారం పోయినా అహంకారం తగ్గలేదంటున్న కాంగ్రెస్...



**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య రచ్చ మొదలైంది. ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాన్ని బిఆర్ఎస్ కార్యాలయంగా మార్చారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అధికారం కోల్పోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా క్యాంప్ కార్యాలయంలో మాజీ సిఎం ఫోటో మాత్రమే ఉండడం ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలు లేకపోవడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ బుధవారం క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి వారి ఫోటోలను గోడలకు పెట్టారు. దీనిపై బిఆర్ఎస్ నేతలు సరైన సమాధానం చెప్పకుండా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు దాడిచేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారంటూ ఎదురుదాడికి దిగారు. ఇందులో ఎంత వాస్తవం ఉందో ఎవరికి అంతు చిక్కడంలేదు. ఇది ఇలా ఉంటే ఇరు పార్టీల నాయకులు సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు దిగడంతోపాటు మీడియా సమావేశాలు పెడుతూ తెగ రచ్చ చేస్తున్నారు.

పరిపాలన సౌలభ్యం కోసం ఆయా నియోజక వర్గాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజక వర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేలకు క్యాంప్ కార్యాలయాలను నిర్మించిన విషయం అందరికి తెలిసిందే. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కూడా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నిర్మించింది. ఈ కార్యాలయం నిర్మించిన నాటి నుండి ప్రజాప్రతినిధిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నివాసం ఉంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు తమ పార్టీ కార్యక్రమాలు కూడా ఈ క్యాంప్ కార్యాలయాన్ని వేదికగా చేసుకొని నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన క్యాంప్ కార్యాలయంలోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంపై అధికార కాంగ్రెస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు క్యాంప్ కార్యాలయంలో రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు కూడా కార్యాలయంలో పెట్టక పోవడంపై మండిపడుతున్నారు. నేటికి కూడా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫోటోలే గోడలపై ఉండడం చూసిన ప్రజలు స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకవెళ్ళడంతో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాలతో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పట్టణ నాయకులతో కలిసి బుధవారం క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలను అమర్చారు. ఇన్ని రోజులు వారి ఫోటోలు పెట్టకపోవడంపై తప్పుపడ్తూ మీడియా ముందు ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి తీరును ఎండగట్టారు.

దీనిపై సరైన సమాధానం చెప్పాల్సిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆ పార్టీ రాష్ట కార్యదర్శి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్‌లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి చేశారని ఆరోపించారు. కుర్చీలను ధ్వంసం చేసి, రిజిష్టర్‌ను చింపివేశారని దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎం, మంత్రి ఫోటోలను గోడలకు అమర్చిన తరువాత బిఆర్ఎస్ నేతలు స్పందించిన తీరును అధికార కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తూ అధికారం పోయినా వారికి అహంకారం తగ్గలేదని మండిపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నేతల మధ్య జరుగుతున్న క్యాంప్ కార్యాలయం రచ్చపై పెద్దఎత్తున ప్రజల్లో చర్చ సాగుతుంది. అధికార పార్టీ నాయకులు ఆరోపించే దానిలో వాస్తవమేనన్నది స్పష్టంగా కంటికి కట్టినట్లుగా కనపడుతున్నా బిఆర్ఎస్ నేతల ఆరోపణలలో అర్థంలేదని మెజార్టీ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాన్ని బిఆర్ఎస్ కార్యాలయంగా మార్చడనడానికి ఆ పార్టీ కార్యక్రమాలను అందులో నిర్వహిస్తూ, పాలక ప్రభుత్వంపై నిత్యం తీవ్ర విమర్శలు చేయడం ఇందుకు నిదర్శనంగా నిలవడంతో బిఆర్ఎస్ నాయకుల తీరును తప్పుపడుతున్నారు.



## బిసిసేన జాతీయ కార్యదర్శిగా రుక్కారావు

**ప్రజాపక్షం/మునగాల:** బిసి సేన జాతీయ కార్యదర్శిగా మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సామాజిక ఉద్యమకారుడు, డాక్టర్ నరాల రుక్కారావును నియమిస్తూ గురువారం హైద్రాబాద్‌లోని బిసి సంఘం కార్యాలయంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య గురువారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రుక్కారావు మాట్లాడుతూ గ్రామ గ్రామన కమిటిలు వేస్తూ బిసి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తనవంతు పనిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి యువనేత డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్, బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామ కృష్ణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి విద్యుత్ కార్మికుల అధ్యక్షుడిగా వసంత్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ డివిజన్, సబ్ డివిజన్ బిసి విద్యుత్ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా పెద్దిశెట్టి వసంత్‌కుమార్‌ను గురువారం మండల కేంద్రంలో జరిగిన బిసి విద్యుత్ కార్మికుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ కార్యదర్శిగా నాతి యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సైదులు, గౌరవ సలహాదారుడుగా మల్లేష్, కోశాధికారిగా పి. నరేష్, గౌరవ అధ్యక్షులుగా ఎం. వెంకటపతి, యాదయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్. వేణు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోట్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా వై. రాము, నారాయణలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథులు డిఈ విద్యాసాగర్, ఏడిఈ సైదులు, జిల్లా అధ్యక్షుడు గంజి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి, జిల్లా లైజింగ్ ఆఫీసర్ మధు పాల్గొన్నారు.

## కేసు నమోదు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని బటోనీ బావి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక డంపు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు ఎస్సై జగన్ అక్కడికి చేరుకొని విచారణ జరిపారు. అనుమతి లేకుండా రహదారి పక్కన భారీగా ఇసుక నిల్వచేసినట్లు గుర్తించిన పోలీసులు ఈదుల రాకేష్ పై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు.



## ఆహారాన్ని సరైన మోతాదులో ఉపయోగిస్తేనే ఆరోగ్యం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మనం తీసుకునే ఆహారంలో నూనెలు, చెక్కర, ఉప్పులను సరైన మోతాదులో ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి సూచించారు. పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా పోషకాహార లోపం, ఒబిసిటి గురించి సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్ అంగన్‌వాడీ1 లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పిల్లలు, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ముఖ్యంగా మునగ ఆకు మనం తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉంటామన్నారు. కిషోర బాలికలు తీసుకుంటున్న తినుభండారాలైన చాక్లెట్స్, బిస్కెట్స్, ఇతర నూనెలో అధికంగా వేయించిన వాటికి బదులుగా ప్రతిరోజు పల్లిపట్టి, నువ్వుల లడ్డు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికి ప్రతినెల బరువులు, ఎత్తుల పరిశీలించి వారి పోషణస్థాయి ఏ విధంగా ఉందో తల్లిదండ్రులకి తెలుసుకునేలా చేసి వారి పోషణ లోపంకు గురికాకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయం



**ప్రజాపక్షం/నూతనకల్ :** విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులను అందజేయడం అభినందనీయమని మండల విద్యాధికారి బానోతు రాములు నాయక్ అన్నారు. గురువారం నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.12వేల విలువ గల క్రీడాదుస్తులను సూర్యాపేట అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో యానాల సత్తిరెడ్డి జ్ఞాపకార్థం యానాల వెంకటరెడ్డి సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఆరోగ్యమే మహాభాగ్యమని అది క్రీడల వల్లనే సాధ్యమన్నారు. క్రీడల వలన విద్యార్థుల్లో చురుకుదనం, జిజ్ఞాస, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని, చదువులో కూడా రాణించగలరని అన్నారు. విద్య, వైద్య, క్రీడ, సాంస్కృతిక, సామాజిక రంగాలలో సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, నాగిరెడ్డి ఉమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు చెరుకు నాగేందర్, చూడి ఉపేందర్ రెడ్డి, జంపాల శిరీష, వీరస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు బరాఖత్‌గూడెం, గణపవరం గ్రామాల్లోని వరి పొలాలను పొలాలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో గత జూలై నెలలో వరి కెఎెం 1638, పెసర, డబ్ల్యూజిజి 385 రకాలను మునగాల మండలంలోని 33 మంది రైతులకు ఉచితంగా పౌండేషన్ సిడ్ పంపిణీ చేశారు. ఇప్పుడు వాటిని నాటిన వరి పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రకాల విత్తనాలు నాటడంలో ఎదుగుదల, పిలకశాతం, పురుగుల నివారణ, తెగుళ్లను తట్టుకునే లక్షణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, భవాని, రమ్య, రైతులు పాల్గొన్నారు.

## కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను గురువారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు బాంధవులు, రైతుల గురించి అన్ని తెలిసి వ్యక్తి, రైతు కుటుంబం నుంచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. రైతుల కష్టాలను తెలిసిన వ్యక్తి కాబట్టే రైతు సంక్షేమం కోసం రూ.2కోట్ల చెక్‌ను సీఎం రేవంత్‌రెడ్డికి కుటుంబసమేతంగా అందించారని అన్నారు. అలాంటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.





## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని గోవింద్ తండ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రోజున ధీరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ బీబీనగర్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో క్యాన్సర్‌కు సంబంధించిన టెస్టులను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సుమలత, ఎయిమ్స్ వైద్యులు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగని శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్‌బండ్‌పై శ్రీవాసవి సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా, సభ్యులతో కలిసి బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. బతుకుమ్మ పండుగ సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో 1000 పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మున్ముందు ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. సమాజ సేవలో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాల సుధాకర్, గజ్జల రవీందర్, రాచకొండ శ్రీనివాస్, కొండ అనిల్ కుమార్, మహంకాళి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## కెవైసి చేయించుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా కెవైసి చేయించుకోవాలని, సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఎస్‌బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, పొదుపు, పెట్టుబడులు, సేవింగ్, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆకుపాముల మేనేజర్ మధుసూదన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిఎఫ్ఎల్ నడిగూడెం కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, ఉదయ్, కోటేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు ఉచితంగా యూరియా ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, గుండు నరేందర్, సారెడ్డి శంకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు. తన కొడుకు రిసెప్షన్ కోసం ఖర్చు చేసే రూ.2కోట్లను నియోజకవర్గంలోని రైతుల కోసం ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ జిందా, కాంగ్రెస్ నాయకుల పోలగాని వెంకటేష్‌గౌడ్, లింగయ్య, అర్జున్‌యాదవ్, బొంగరాల కిరణ్, దండ ప్రభాకర్‌రెడ్డి, శ్రీహరినాయక్, కొండ జోష్‌గౌడ్, నాగరాజుయాదవ్, సుధాకర్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## 21న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

**ప్రజాపక్షం/ హాలియా:** ఈనెల 21న దేవరకొండలోని బాలుర పాఠశాలలో 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక చేస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూలోకరావు, కర్తవ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే బాలబాలికలు 55 కేజీల లోపు ఉండాలని, 16 సంవత్సరాలకు మించకుండా ఉండాలని తెలిపారు. ఎంపికలు పాల్గొనే బాల బాలికలు స్టడీ సర్టిఫికెట్స్ ఒరిజినల్, ఆధార్ కార్డు వెంట తీసుకోవాలని చెప్పారు.

## మదర్ డెయిరీ డైరెక్టర్ పదవికి మారెడ్డి కొండల్ రెడ్డి నామినేషన్



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మదర్ డెయిరీ డైరెక్టర్గా భారీ మెజార్టీతో గెలిపించాలని మైలారిగూడెం పాల సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారెడ్డి కొండల్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ మదర్ డెయిరీలో డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కర్రె వెంకటయ్య, సట్టు తిరుమలేష్, దొంతిరి సోమిరెడ్డి, సందిల భాస్కర్ గౌడ్, ఒగ్గు భిక్షపతి, రంగారెడ్డి ఉన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు



**ప్రజాపక్షం/వలిగొండ :** నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లో ఉందని వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామ కార్యదర్శి నాగరాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిషేధిత ప్రాంతంలో ఫ్లెక్సీలు పెడితే చర్యలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరి గుట్ట దేవస్థానం అధికారులకు కొండ క్రింద దేవస్థానం పరిధిలో ఫ్లెక్సీ నిషేధిత ప్రాంతంలో అన్యమతస్తుల మరియు రాజకీయ పరమైన వ్యక్తుల సంబంధిత ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున వాటిని తక్షణమే తొలగించి భవిష్యత్తులో ఇటువంటివి ఏర్పాటు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని తద్వారా ఆలయ పవిత్రతకు భంగం కాకుండా ఉండేలా చూడాలని దేవస్థాన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో బండి అనిల్, దండబోయిన వెంకటేష్, బూడిద మచ్చేందర్, ఆలేటి కర్ణ, పూలేపాక అంబేద్కర్, చిగురుపల్లి నరేష్, ప్రహ్లాద తదితరులు ఉన్నారు.

## ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మహేంద్ర (మేదరి) సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వము మేదరులకు వెదురు బొంగుల కొనుగోలుపై సబ్సిడీ ఇచ్చి వారి కుల వృత్తిని నిర్వహించుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావడానికి పూర్తిగా సహకరించిందని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా అదేవిధంగా మేదర కులస్తులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. వినియోగదారులు కూడా ప్లాస్టిక్ను బహిష్కరించి వెదురుతో చేసిన వస్తువులను ఉపయోగించాలని తద్వారా పర్యావరణాన్ని కూడా కాపాడిన వారు అవుతారని కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహేంద్ర సంఘం పెద్దలను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీనివాస్, ఏలుముల భాస్కర్, తుమ్మల బుచ్చి రాములు, వాసం శంకర్, వాసం వెంకటేష్, కనికరం బిక్షపతి, వాసం రాజు, వాసం రమేష్, కల్లూరి రాజు, వాసం సాయిరాం, వాసం ధనలక్ష్మి, వాసం లక్ష్మి, వాసం రేణుక, ఎలుముల నాగలక్ష్మి, కనికర మహేందర్ పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మూటకొండూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి

**ప్రజాపక్షం/మోటకొండూరు:** దాతల సహకారంతో మోటకొండూరు ప్రభుత్వ ఆసుపత్రికి గత కొన్ని సంవత్సరాల క్రితం అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ప్పటికీ పాలకుల నిర్లక్ష్యమో లేక నిధుల లేమీనో తెలియదుకానీ అంబులెన్స్ లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ఆసుపత్రిలో వైద్యులు సక్రమంగా రాక ఆసుపత్రి పరిస్థితి దారుణంగా తయారైందని, దాతలు అంబులెన్స్ ఇప్పిస్తే దానిలో డీజిల్ పోసే దిక్కు కూడా లేక పక్కన పెట్టిన దయనీయ స్థితిలో ఉందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్ అన్నారు. వారు గురువారం పివైఎల్ యాదాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల సర్వేలో భాగంగా మోటకొండూరు ఆసుపత్రిని పరిశీలించారు. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని, పిహెచ్సిని 30 పడకలకు పెంచాలని, హాస్పిటల్ కి ప్రభుత్వం నుండి అంబులెన్స్ సౌకర్యం వెంటనే ఏర్పాటు చేయాలని,




గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, వడ్లకొండ నాగరాజు, ఉపాధ్యక్షులు శికిలం వెంకటేష్, ఎలగందుల సిద్దులు, నాయకులు ఆకుల కృష్ణ , వడ్డేపల్లి బాలరాజు, మారుజోడు కుమార్,నర్సింగరావు, ఎస్.రాములు, ఆర్.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/హాలియా:** ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలను సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి గురువారం పరామర్శించారు. అనుములలోని కాంగ్రెస్ పార్టీ అభిమాని బొమ్మ పూలమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో పాటు చిన్న అనుముల గ్రామానికి చెందిన నడ్డి దయాకర్ ఇటీవల మృతి చెందారు. దీంతోపాటు అనుముల గ్రామానికి చెందిన కుందూరు భరత్ రెడ్డి గురువారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే జై వీర్రెడ్డి పరామర్శించి సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మృతుల కుటుంబాలకు తాము వెన్నంటి ఉంటామని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చెప్పారు . పార్టీ కార్యకర్తలకు అన్నివేళల అందుబాటులో ఉండి వారి బాగోగులు చూసుకొని అవసరాన్ని బట్టి వారికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సాగర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,గౌని రాజా రమేష్, సైదులు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, నడ్డి వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ఈదయ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉప్పు చక్కెరతో ముప్పు

**ప్రజాపక్షం/ హాలియా:** మనం రోజు వాడే ఉప్పు పంచదార నూనెలను ఎంత తక్కువ వాడితే అంత ఆరోగ్యంగా ఉంటామని జిల్లా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి అన్నారు. గురువారం అనుముల ప్రాజెక్టు పరిధిలోని హాలియా సెక్టర్ లో హాలియా2 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి మాట్లాడుతూ తల్లులకు కిశోర బాలికలు రోజు వారి తీసుకునే ఆహారంలో ఉప్పు చక్కెర నూనె తక్కువ మోతాదులో వాడితే ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని చెప్పారు. వీటిని అధికంగా వాడితే ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయని ఆమె సూచించారు. గర్భిణీలు బాలింతలు కిషోర్ బాలికలు తీసుకోవలసిన పోషణ



గురించి వివరించారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, భవిత టీచర్ వాణి, వజ్రమ్మ, విజయ, నర్మద, మంగమ్మ ,శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి చామలకు వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఇంకా స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తడక వెంకటేశ్వర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. భువనగిరి నియోజకవర్గం, మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వంతెనలను పూర్తి చేసి ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేటట్లు చేయాలని కోరారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలుపరిచి విజయం సాధించిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఈ మేరకు ఆయనకు ఎంపీ దిశా నిర్దేశం చేశారు. ఇలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ మోటె రాజు మోటె మహేష్ గుత్తి బాల శంకర్ ఉన్నారు.

## తక్షణమే ప్రతిపాదనలు పంపించాలి



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** ఎంపిడిఓ కార్యాలయం శిథిలావస్థలో ఉన్నందున నూతన కార్యాలయ భవన నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరుమలగిరి సాగర్ ఎంపిడిఓను ఆదేశించారు.గురువారం ఆమె తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాగా ఎంపిడిఓ కార్యాలయం అన్ని గదులు శిథిలావస్థకు చేరుకొని విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో ఎంపిడిఓ తో పాటు, సిబ్బంది ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అన్ని గదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణానికి గాను వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు .

## పాఠశాలల ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని దామెర భీమనపల్లి ప్రాథమిక, ఉన్నత, కస్తూరిబా పాఠశాలలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, పాఠశాల రికార్డులను పరిశీలించారు.అలాగే పాఠశాల పరిసరాలు,మధ్యాహ్న భోజనం, ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్ లను పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ ఆంగ్లభాషలోనే బోధన చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. అలాగే మర్రిగూడ కస్తూరిబా పాఠశాలను సందర్శించి స్టోర్ రూమ్,పాఠశాల తరగతి గదులను పరిశీలించి,తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.





## చేనేత నూలు, వస్త్రాలపై జిఎస్‌టి ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** చేనేత నూలు మరియు వస్త్రాలపై జిఎస్‌టిని ఎత్తివేయాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్‌రావుకు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో మెమోరండం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిఎస్‌టి సవరణలో భాగంగా చేనేతపై ఉన్న 5 శాతం జిఎస్‌టిని అలాగే ఉంచడం జరిగిందని తక్షణమే చేనేత నూలు మరియు వస్త్రాలపై ఉన్న జిఎస్‌టిని పూర్తిగా ఎత్తివేయాలని, చేనేత నూలు పై 30 శాతం సబ్సిడి అందించాలని, 100 శాతం సబ్సిడితో చేనేత పరికరాలను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో చేనేత కార్మిక మండల అధ్యక్షులు దుదుక ఉప్పలయ్య, రాములు, యాదయ్య, యాదగిరి, శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో కుండపోత వర్షం

**ప్రజాపక్షం/ నందికొండ:** ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వాతావరణం పొడిగా ఉండి ఉక్క పోతతో అల్లాడిన ప్రజలు మధ్యాహ్నం గంటల తర్వాత కొద్ది సేపటికే కారు మబ్బులు కమ్ముకుని భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశం అంతా కారు మబ్బులు కమ్ముకోవడంతో సాయంత్రం 4గంటలకే వెలుతురు మందగించింది ఒక్కసారిగా మొదలైన వాన గంటపాటు కుండపోతగా కురిసింది. ఆకాశానికి చిల్లు పడినట్టు వరుణుడు విరుచుకుపడ్డాడు. గంటపాటు దంచి కొట్టిన వర్షానికి వార్డులోని రోడ్లు జలమయమయ్యాయి.పలు చోట్ల వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో పాఠశాల నుంచి ఇంటికి వెళుతున్న విద్యార్థులు,చిన్నరులు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. సాగర్ లో గంట పాటు కురిసిన వర్షానికి 2.5 సెంటీమీటర్లవర్షపాతం నమోదయింది.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎంబిబిఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందని డిఎస్ఆర్ సత్యం ఫౌండేషన్ చైర్మన్ దోనాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణానికి చెంది న చిన్న పాక లక్ష్మీనారాయ ణ కుమారులు రితీష్ , రాకేష్ లు ఎంబిబిఎస్ చదువుతున్నారు వీరు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారి హాస్టల్ ఫీజు కొరకై డిఎస్ఆర్ సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దోనాల శ్రీనివాస్ రెడ్డి 12000 ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారు మంచి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ , సతీష్ రెడ్డి , మనోజు రెడ్డి,రవి గౌడ్, కిషోర్ బాబు వర్ధన్ పాల్గొన్నారు



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే టిఎస్ ఎస్‌టియు లక్ష్యం





**ప్రజాపక్షం/మునగాల:** రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే టిఎస్ ఎస్‌టియు సంఘం లక్ష్యమని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్టీయు మండల కమిటి సమావేశంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎలు, పిఆర్‌సిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి, పాఠశాల విద్యా వ్యవస్థను అన్ని రంగాలల్లో తీర్చిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్టీయు మండల అధ్యక్షుడిగా సత్తూరి బిక్షం, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి సుదర్శన్‌రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు ఎర్ర అంజన్‌రెడ్డి, జిల్లా నాయకులు కంచుగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రతిగీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఉచితంగా అందించాలి



**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్రంలోని గీతాకార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మోటార్ సైకిల్‌లను అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక వాసవి గార్డెన్‌లో కల్లు గీత కార్మిక సంఘం మండల మూడవ మహాసభ సూదగాని రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం పథకావిష్కరణ చేసి ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారుతున్నా కల్లు గీత వృత్తిని ఆధునికరించే ప్రయత్నాం చేయడం లేదని ఇప్పటికైన గీత వృత్తిలో ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని, పెన్షన్లు అందించాలని, ప్రతి కార్మికుడికి రెండు లక్షల సబ్సిడి రుణాలు అందించాలని, ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి కేటాయిస్తూ, నీటి వసతి కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించి కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా రూ. 10లక్షలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వెంకటేష్, మండల కార్యదర్శి బిక్షం, పిఏసిఎస్ చైర్మన్ బిక్షం, సంఘం సినియర్ నాయకులు యాదగిరి, పరుశరాములు, మల్లయ్య, ప్రభాకర్, అంజయ్య, సోమయ్య, వెంకటేష్, కొమరయ్య, కాశయ్య, సోమనర్సయ్య, యాదగిరి, కాశయ్య, బిక్షపతి, అంజయ్య, లింగయ్య, ఐలయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గత 40 సంవత్సరాలుగా నడిపిస్తున్న శ్రీ శ్రీ జగద్గురు బాలయోగి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని కొంతమంది తప్పుడు మార్గంలో ఆక్రమించుకునేందుకు చూస్తున్నారని ఆలయ కమిటీ సెక్రటరీ గంగాధర్ చారి ఆరోపించారు. గురువారం నల్లగొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1980 నుంచి నల్లగొండ పట్టణ పరిధిలోని గంధ వారి గూడెం సమీపంలోమాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని నెలకొల్పి భక్తి భావంతో సేవలందిస్తున్నామని తెలిపారు. 15 ఎకరాల 24 గంటల భూమిలో ఆశ్రమాన్ని నిర్మించి గోశాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ భూమిని కొనుగోలు చేసేందుకు భక్తుల దాతల నుండి నిధులు సేకరించి ట్రస్ట్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కొంతమంది ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి ఆశ్రమాన్ని అక్రమించుకోవాలని ప్రయత్నించడంతో




1995లో కోర్టుకు వేయడం జరిగిందని దీనిపై కోర్టు తీర్పు ఇవ్వకముందే వారు ఆశ్రమాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కమిటీ నిర్ణయం ప్రకారం ఆశ్రమం పైన ఇతరులకు హక్కు లేదని బైలాలో ఉన్నప్పటికీ తప్పుడు మార్గంలో ఆశ్రమాన్ని దక్కించుకోవాలని చూస్తున్నారని ఇప్పటికైనా ఆలోచనలు విరమించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింత ముత్యాల రావు, గోవర్ధన్ తదితరులున్నారు.

## బిసి న్యాయవాదులు ఉద్యమాలకు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీసీ న్యాయవాదులకు స్కాలర్షిప్ వెయ్యి రూపాయల నుండి పదివేలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం అడ్వకేట్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ దూగుంట్ల శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బిసిన్యాయవాది శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ న్యాయవాదులకు జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వంలో కోర్టుల్లో వాటా కల్పించాలని ఆర్ కృష్ణ ఉద్యమానికి బీసీ న్యాయవాదులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ వి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పుట్టా వెంకన్న గౌడ్, న్యాయవాది గంగాధర వెంకటేశ్వర్లు, శ్రీధర్,,బత్తుల శ్రీనివాస్, ఏరుకొండ హరి,మల్లబోయిన సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/గుండాల;** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గుండాల మండల కేంద్రంలోని స్థానిక పిహెచ్‌సిలో వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, సురక్షిత ప్రసవాలు, రక్తహీనత నిర్మూలన వంటి అంశాలపై అవగహాన కల్పించారు. గర్భిణి స్త్రీలకు తగిన వైద్య పరీక్షలు చేయించడం, ఆహారపు అలవాట్లలో పోషకాహారానికి ప్రముఖ్యతను వివరించారు. రక్త హీనత నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తల్లిపాల ప్రాముఖ్యత, బాలల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు డా. స్వప్న, చర్మ వైద్య నిపుణులు డా. కౌషిక్‌కుమార్, మానసిక వైద్య నిపుణులు డా. ప్రీతి స్వరూప్, సిహెచ్‌వో వెంకటేషం, పిహెచ్ఎన్ వనజకుమారి, హెచ్ఏ రవి, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు వెంటనే ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల వద్ద మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే స్పందించి అర్హతలు ఉన్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వెంటనే కాంట్రాక్ట్ ఇవ్వాలన్నారు. లేకుంటే విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగవల్సిన పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో చికూరి అశోక్, రమాకాంత్, రమణ, జానకిరాములు, మధు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో రోడ్డు ప్రమాదం... పలువురుకి తీవ్ర గాయాలు..

**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక డౌన్ పార్కు ముత్యాలమ్మ గుడి మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడిన ఘటన నందికొండ మునిసిపాలిటీలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ ముత్తయ్య తెలిపిన సమాచారం ప్రకారం హిల్ కాలనీ నుండి మాచర్ల వైపు వెళ్తున్న ఆటోను మాచర్ల నుండి సాగర్ వైపు వస్తున్న బొలెరో వాహనం అతివేగంతోఆటోను బలంగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న బాలు నాయక్,మల్లేశ్వరి,ఆటో డ్రైవర్ రవి నాయక్,విగ్నేష్,లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించటం జరిగిందని అతి వేగమే ప్రమాదానికి కారణమని అందుకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.






# ఎస్‌వీఎన్‌లో బతుకమ్మ సంబరాలు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్‌వీఎన్ డిజిటల్ స్కూల్లో శుక్రవారం ఎస్‌విఎన్ బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరుకానున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా జరిగే కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్ కోరారు. పెద్ద సంఖ్యలో పాఠశాల శ్రేయోభిలాషులు, పేరెంట్స్ హాజరు కావాలని కోరారు.

# డ్రైనేజీ లేక ఇబ్బందులు



**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని ఇడికూడ గ్రామం ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఇడికూడ గ్రామానికి మంజూరైన 10లక్షల రూపాయల ఎస్సీ సబ్‌ప్లాన్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎస్సీ కాలనీలోనే చేపట్టాలని పలువురు ఎస్సీ కాలనీ వాసులు గురువారం పంచాయితీ కార్యదర్శి ,ఎంపిఓను కలిసి తమ సమస్యలను వెలిబుచ్చారు. గ్రామానికి చెందిన డ్రైనేజీ వాటర్ ఎక్కువ మొత్తంలో ఈ కాలనీ మీదుగా మరికి నీరు వెళ్లుతుందని అన్నారు. ఎస్సీసబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# కలెక్టర్‌కు వినతిపత్రం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కోరుతూ నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి డిలిమిటేషన్ కమిటీకి సిఫారసు చేస్తానని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షుడు పోతరాజుసు శంక రయ్య, అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్లు గోపాల్, బొడ్డు శంక రయ్య, నల్ల నరేందర్, గంగాపురం యాద య్య, కూనూరు కృష్ణ, ఫజల్, గడ్డం యాద గిరి, నరేందర్, నర్సింహాచారి, ఇమామ్, వెంక టయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు అందించే ఉన్నత విద్యా అవకాశాలను కూడా అందిపుచ్చుకోవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. గురు వారం తెలుగు విభాగం, సత్యసాయి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో "వర్తమానంలో మన నడవడి మన భవిష్యత్ ను ఎలా నిర్ణయిస్తుంది" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ వ్యాస రచన పోటీల్లో చింతోజు ఉమామహే శ్వరి, డి. రాజు, బంధారపు మాధవిలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయు. పి. నిశ్చల, షేక్ అక్సర్ లకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి. ప్రథమ బహుమతి గెల్చుకున్న విద్యార్థి త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలి పారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి భాధ్యు లు నాంపల్లి మురళయ్య పుల్ల విశ్వేశ్వర్, కొరవి తుకా రం కంచర్ల విజయ, ముషం శోభ, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు ప్రభాకర్, గోవర్ధన గిరి, లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధేయవాది కంది సూర్యనారాయణ ఆదర్శప్రాయుడు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వెనుకబడిన బీసీల అభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గాంధేయవాది కంది సూర్య నారాయణ ఆదర్శపురాయుడని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకుడు డివి నరేంద్రరావు అన్నారు. రవీంద్ర భారతిలో తెలంగాణ నాయి బ్రాహ్మణ చైతన్య సమితి అధ్యక్షుడు చేర్యాల రాకేష్ ఆధ్వర్యంలో సూర్యనా రాయణ దంపతులకు జరిగిన సన్మాన ఉత్సవ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 94 సంవత్సరాల వయసులో కూడా యువకులతో పోటీ పడుతూ సంఘానికి చేస్తున్న సేవలు ఎనలేనివని అన్నారు. అందరిని సమంగా ప్రేమిస్తూ అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఇతరులను ప్రోత్సహించే సహృదయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు సూర్యనారా యణ, సుగుణ దంపతులను గజమాలలతో, సన్మాన పత్రాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. డాక్టర్ రాపోలు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డ్ ఆర్డిఓ సూర్యనారాయణ, దేవరకొండ నాగ రాజు, చెన్నారం మల్లేష్, వనపట్ల సుబ్బయ్య, గుర్రప్ప, యాక నారాయణ, కొలనుపాక కుమారస్వామి, యాద గిరి, నేలపట్ల చంద్రశేఖర్, నేలపట్ల రమేష్, ముక్త శీను, గాంధీ బాబు, ఎం అనంత దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చిత్రపటాలను తప్పనిసరిగా ఉంచాలని సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అంజద్‌అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. గురువారం వారు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోల గాని బాలు గౌడ్, ఐఎన్‌టియుసి పట్టణ అధ్యక్షులు రెబల్ శ్రీనుతో కలిసి మాట్లాడారు. క్యాంప్ కార్యాలయం అనేది ప్రభుత్వం ఎమ్మెల్యేల కోసం కట్టించిన కార్యాలయమని అది సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రైవేట్ ఆస్తికాదని అన్నారు. కాబట్టి క్యాంప్ కార్యాలయంలో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలని, సీఎం, మంత్రి చిత్రపటాలు క్యాంప్ కార్యాలయంలో లేవని తమకు ప్రజల నుండి ఫిర్యాదు వచ్చిన సందర్భంగా తాము బుధవారం మీడి యా సమక్షం లో చిత్రపటాలు పెట్టామన్నారు. కొందరు బిఆర్‌ఎస్ నాయకులు క్యాంప్ కా ర్యాలయాన్ని జగదీష్ రెడ్డి ప్రైవేట్ ఆస్తిగా పేర్కొనడాన్ని వారు తప్పుపట్టారు.

# జ్ఞాన జ్యోతిని వెలిగించేది గురువులే...

**ప్రజాపక్షం/దేవరకొండ;** పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో గురువారం నియోజకవర్గంలోని మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ సన్మాన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఎంఎ ల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లా డుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమం ద్వారా మండలంలోని ఉపా ధ్యాయులలో నూతన ఉత్సా హాన్ని నింపిందని, తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీ పడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యూనుస్, మాజీ ఎంపిపి బిక్కు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివోలు డానియల్, వెంకటయ్య, చంద్రమౌళి, ఎంఈవోలు మాతృనాయక్, నాగేశ్వర్‌రావు, గోప్యనాయక్, నర్సింహా, శ్రీనివాస్, అంజయ్య, వెంకటయ్య, బ్రహ్మచారి, ఉత్తమ ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.





# అపూర్వంగా ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పది.. కాదు 20 కాదు ఏకంగా 45 ఏళ్ల తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థులు అందరు ఓకే వేదిక మీద కలిశారు 1977/79లో ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూపులో చదివిన పూర్వ విద్యార్థులు గ్రీన్ రిచ్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపురున్నారు. మొదట మరణించిన అధ్యాపకులకు, సహాధ్యాయులకు వారి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం తమకు విద్య బుద్దులు నేర్పిన పూర్వపు లెక్చరర్స్ మధుసూదన్, ఛత్రజ్ఞాన్ రెడ్డి లను ఘనంగా సన్మానిం చారు. 46ఎండ్ల తర్వాత కలుసుకున్న సహధ్యాయులు ఒకరినొకరు ఆత్మీయులుగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ,కొండ క్రింది సదా శివరెడ్డి, కందిమల్ల శంకర్ రెడ్డి, మురిశెట్టి అంజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, అనిల్ గొల్ల , రవీందర్ రెడ్డి ,చాడ హరీష్ కుమార్, బాల్ రెడ్డి ,వెంకటరెడ్డి పొనుగోటి మనోహర్, మహి మూద్, ప్రతాపరెడ్డి, దయానంద్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కంటి చూపు కానుకతో అజరామరం



**ప్రజాపక్షం/నల్లగొండ:** మునుగోడు మండలం గూడపూరు గ్రామా నికి చెందిన దర్శనం నాగార్జున, నల్లగొండ పట్టణంలోని సూర్యన గర్ కాలనీ చెంది న చీదల బిక్షం గురువారం మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యుల అనుమతి వారి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హర నాథ్,మేనేజర్ డాక్టర్ పుల్లారావులు మాట్లాడుతూ ఈ రెండు నేత్ర దానాల ద్వారా ఆరుగురు కార్నియల్ అంధులకు కంటి చూపు ప్రసాదించబడనుందని తెలిపారు.మరణం శాశ్వతం, కానీ మన నేత్రాలు మరొకరికి కొత్త జీవితం ఇస్తాయని నేత్రదానం చేసిన కుటుంబాలు చూపించిన ఈ త్యాగం దాతృత్వం సమాజానికి ప్రేర ణ అనేక మత గ్రంథాలలో కూడా నేత్రదానం మోక్షసిద్ధికి దారి తీస్తుందని స్పష్టంగా పేర్కొనబడింది అని తెలిపారు. ఈ కార్యక్ర మంలోఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునో ముల,ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీషా తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్ల సమావేశం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో గురువారం పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ మాట్లా డుతూ బ్యాంకర్ల పీఎం.స్వామిదిలోన్ల విషయంలో ప్రస్తుతం లోక కల్యాణ్ మేలా క్యాంపులు ఈనెల 17 నుంచి వచ్చే నెల 2వరకు నిర్వహిస్తున్నామని, క్యాంపుల్లో వీది వ్యాపారులకు మొదటి విడత రూ.15వేలు, రెండవ విడత రూ.25వేలు, మూడో విడత రూ.50వేల రుణం మంజూరు చేయాలన్నారు. రూ.50వేల రుణం తీరిన తరువాత వ్యాపారులకు రూ.30వేల క్రెడిట్‌కార్డు ఇవ్వాల న్నారు. అదేవిధంగా బ్యాంకుల్లో ఉన్న ఎన్‌పీఏ విషయంలో కూడా మున్సిపాలిటీ నుంచి పూర్తిగా సహకరిస్తామని ఎన్‌పీఏ రిసోర్స్ పర్సన్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్ల ద్వారా క్లియర్ చేస్తామన్నారు. కార్య క్రమంలో మెప్మా టీఎంసీ బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీని వాస్, వెంకటేశ్వర్లు, వివిధ బ్యాంకుల అధికారులు అజయ్, అనిల్ కుమార్, రమేష్, నాగరాజు, వరప్రసాద్, శ్రీహర్ష, క్రాంతికుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ జీతం కోసం పనిచేసే వారు కొందరుంటే, ప్రభుత్వ విద్య బలోపేతం కొరకు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును మార్చేవారు కొందరుంటారని అదే కోవకు చెందిన వారు తవక్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెంది రాజేందర్‌రెడ్డి అని అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా తవక్లాపూర్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో తాను ఒంటి చేత్తో పాఠశాలను దేవరకొండ నియోజకవర్గంలోనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలను మార్చి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించి ఆహ్లాదకమరమైన వాతావరణాన్ని కల్పించారని అన్నారు. పది మంది ఉంటే గగనం అనే ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మండలంలో 100కు పైచిలుకు విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఆదర్శంగా నిలిపారు రాజేందర్‌రెడ్డి. అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి గతంలో పలు ఉత్తమ అవార్డులు పొందడం గమనార్హం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజేందర్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై గురువారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ చేతుల మీదుగా సన్మానం పొంది మెమోంటో, ప్రశంసా పత్రాన్ని



పొందడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ సేవలు సమాజంలో విస్తరించాలి

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పీఏ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేయబడిన లయన్స్ క్లబ్ పీఏ పల్లి శాఖ ఆవిర్భావ సభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రసంగిస్తూ, లయన్స్ క్లబ్ సేవలు సమాజంలో విశిష్టమైనవి అని గుర్తు చేశారు. గ్రామీణ స్థాయిలో పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ మరింతగా సేవలు విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని, విద్య, ఆరోగ్యం, శానిటేషన్, పేద ప్రజల అవసరాల తీర్చడంలో ఈ సంస్థ చేసే సేవలు ఎంతో గొప్పవని కీర్తించారు. పీఏ పల్లిలో లయన్స్ క్లబ్ ప్రారంభం కావడం అభినందనీయమైన విషయని. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా లయన్స్ క్లబ్ సేవలు కొనసాగాలని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించి అభినందించారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ రైతులు, ఉత్తమ పారిశుధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాజేందర్ రెడ్డి, స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ ఆనంద్ గౌడ్, మండల ఉపాధ్యక్షురాలు మౌనిక, సాయికుమార్, ఉపాధ్యక్షులు భీమరాజు, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ మండలాధ్యక్షులు రవీందర్ రెడ్డి, రవిశంకర్, డాక్టర్ పాండు, చీర గణేష్, రమేష్ గౌడ్, జహంగీర్ గౌడ్, పరమేష్ నాయక్, ప్రవీణ్ రెడ్డి, రాము నాయక్ పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా సేవాపక్షం పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పలు సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం భారతీయ జనతా పార్టీ మున్సిపల్ శాఖ చౌటుప్పల్ పురపాలక పరిధిలోని లింగోజిగూడెం గ్రామం 3వ, వార్డు 28, వ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ స్వచ్ఛభారత్, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని శంకరయ్య, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛభారత్



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆకుల సైదులు, శక్తి కేంద్రం ప్రబారి శత్రు నాయక్ మండల, సేవా పక్షం కన్వీనర్ మాలోత్ రమేష్ నాయక్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, నాయకులు యాట పెంటయ్య, కొక్కొండ లక్ష్మీ నారాయణ, ఆకుల రమేష్, చాంద్ పాషా, పాముల రామచంద్రం పాల్గొన్నారు.

# సత్తమ్మ చిత్రపటానికి నివాళులు



**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్, యాదయ్య గౌడ్‌ల తల్లి తుమ్మలపల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ వృద్యాప్యంతో బాధపడుతూ మరణించారు. గురువారం జరిగిన సత్తమ్మ దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి , మాజీ ఎంఎల్‌ఏ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపిపి తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్ , యెత్తపు మధుసుధన్‌రెడ్డి, కొత్తపాటి సతీష్, బొడ్డు సతీష్ గౌడ్, కురుపాటి సుదర్శన్ ,బోయపల్లి అనంతకుమార్ పాల్గొన్నారు.

# సమర్థవంతంగా పోషణమాసం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పోషణమాసం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సీడీపీవో రేఖల మమత అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడు రోజుల పాటు పోషన్ భీ పడాయి బఢీ శిక్షణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించుకోని ముగించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అంగన్‌వాడి టీచర్లు దివ్యాంగుల పిల్లలను గుర్తించడం, వారి సంరక్షణ గురించి అంగన్‌వాడి టీచర్లు తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహన, గృహ సందర్శనల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో అక్టోబర్ 16వరకు పోషణమాసం కార్యక్రమాలు నిర్వహించబడిన థీమ్స్, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాధిక, వాణి, లీలాకుమారి, నజీమా బేగం, నాగమణి, పద్మ, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.



# బ్లాస్టింగ్‌లతో బెంబేలవుతున్న ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతింటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న రవాణ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి వాహనాల రాకపోకలను నియంత్రించాలని వారు కోరుతున్నారు.

**మంగలితండా రోడ్డు అస్తవ్యస్తం...**

**రైతు యల్లయ్య**



కోదాడ మండలంలోని మంగలితండా వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా మారింది. తండాకు 500 మీటర్ల దూరంలో ఉన్న మిడ్ వెస్ట్ క్వారీలో భారీ వాహనాలు ఈ రోడ్డు గుండా వెళ్తుండటంతో గుంతలుగా ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రహదారి మరమ్మతులు చేయించాలని మిడ్ వెస్ట్ క్వారీ వాళ్లను అడిగితే ప్రభుత్వం నిధుల కింద అధికారులే మరమ్మతులు చేస్తారని నిర్లక్షపు సమాదానం చెబుతున్నారని రైతు ఆరోపించారు.

**బావిలో నీరు ఇంకిపోతున్నాయి**

**కనక లింగయ్య రైతు ఆవేదన**



మిడ్ వెస్ట్ క్వారీలో బాంబ్ బ్లాస్టలు బాగా జరుగుతున్నాయి. దీంతో వ్యవసాయ బావులన్ని బూడుతున్నాయని, బావిలో నీళ్లు ఇంకిపోతున్నాయని రైతు లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలకు భారీ నష్టం జరుగుతున్న సం బంధిత అధికారులు పట్టించుకోవడంలేదని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం భారీ బాంబ్ బ్లాసింగ్‌కు పొలంలో కలుపుతీస్తున్న మహిళలపై గ్రానైట్ రాయి కొద్దిపాటి దూరంలో పడ్డదని, ఇది రెండోసారి కావడంలో పొలంలో పనిచేయడానికి కూలీలు సై తం రావడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

**పంట పొలాలు దెబ్బతింటున్నాయి**

**గ్రామస్తుడు ధారావత్ వీరు**



మా మంగలితండా గ్రామానికి 300 మీటర్ల దూరంలో ఉన్న మిడ్ వెస్ట్ గ్రానైట్ వల్ల మన గ్రామానికి, మా పంట పొలాలకు చాల సమస్యలు వస్తున్నాయి. గ్రామం నుండి ఎన్‌హెచ్ 9 వరకు ఉన్న రోడ్డు మిడ్ వెస్ట్ గ్రానైట్ భారీ లారీలు అధిక రవాణ వల్ల రోడ్డు చాల ఆధ్వాన్నంగా తయారైందని, భారీ వాహనాలు రోడ్డు మీద వెళ్లటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ అంటే చుట్టు పక్కల ఉన్న గ్రామంలో చాటింపు వేయించి ప్రజలు నేరుగా సమాచారం సేకరించాలి కాని అటువంటి పరిస్థితి లేదు. ప్రజలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా కలెక్టర్ నేరుగా వచ్చి క్వారి సంబంధిత గ్రామాల్లో ఏర్పాటు చేయాలి.

# కార్తీక్‌రెడ్డిని కలిసిన ముత్యాలు

**ప్రజాపక్షం/డిండి;** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పటోల్ల కార్తీక్‌రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా బిఆర్ఎస్ డిండి మండల వడ్డెర గూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు కలిశారు. ఈసందర్భంగా శాలువాతో కార్తీక్ రెడ్డిని సన్మానించిన ముత్యాలు శుభాకాంక్షలు తెలిపారు.



# రూ. 20వేలు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలోని అంగడిపేట తండాలో తుల్జా భవాని ఆలయ విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి గాను గురువారం కున్ రెడ్డి అనుష రాజశేఖర్ రెడ్డి 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో తండా పెద్దలు గ్రామస్తులతో పాటు ముఖ్యులు రామవత్ చిరంజీవి, నాగు నాయక్‌లు పాల్గొన్నారు.

